గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 | హైదరాబాదు—దక్కన్. | REGISTERED No. M. 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర కార్తిక శు॥ ౧౫ బుధవారము (౯ నవంబరు ౧౯౨౭) { సంచిక ౯౦

అధిక ప్రసంగాలు

వేనవేల మైళ్ళ దూరమున నివసించుచుండు మేయో కన్యారత్నమునకు „భారతమాత" పై యెంతటి చెప్పరాని ప్రేమమో కాని యదే పనిగా మన దేశమునకు ఖర్చులు భరించి కొనివచ్చి, తిరిగి, యోపికతో నొక గొప్ప గ్రంథమును వ్రాసెను గా! తెల్లవారికే యిట్టివి చెల్లును! మనవారెందఱు వారి దేశముల కేగుట లేదు? కాని యొక్కరైనగాని ఆంగ్లదేశ మాత! అమెరికా మాత! యాంకీ మాత! ఫరంగీ మాత! హాహా మాత! అని ముద్దుపేరులు పెట్టి గ్రంథమంతయు మన కన్యకామణి వ్రాసినట్లు వ్రాయగలిగిరా!

* * * *

ఎందఱు మనలో దాతలు లేరు! ఎందఱు ఆంగ్లదేశ భక్తులు, అమెరికా దేశ ప్రియులు, ఫ్రాన్సుదేశ ప్రియులు మనలో లేరు. వారందఱిట్టి గ్రంథముల నందఱకు సుభిక్షముగా పంచిపెట్టిరా? దాతలనగా నింగ్లాండులోనే గదా చూడవలెను.

* * * * *

మేయో కన్యకకు అవకాశము బాగుగానుండ కపోవు అమె యిదివరకే యొక దేశమును గూర్చి వ్రాసియుండెను. మఱియు నిప్పుడు హిందూస్థానమును గుఱించి వ్రాసెను. ఇకముందు జర్మనీలోని నగ్న స్త్రీ పురుషుల సంఘములను గుఱించియు, ఇంగ్లాండు, ఫ్రాన్సులోని రాత్రి కూటముల (Night clubs) గుఱించియు వ్రాయుచున్నదనుకొనవచ్చును.

* * * * *

రాత్రికూటాలు మనగా నేమనియా? పాశ్చాత్య దేశములలో యువతీ యువకుల సంఘములు కొన్ని యేర్పడి యున్నవి. అందు స్త్రీ పురుషులు పత్న్యులు గాను ప్రతిరేయి చిందులాడుచుండెదరు. వారు రాత్రి కాలమందే సమకూడెదరు. వారి యాచారత్వము

మనవంటి వారకైన చెప్పినట్లైన నొరలెగ బడినట్లు కాని యొక తెల్లకారనే ప్రేస్ అను వారిట్లు ఆంగ్ల పత్రికలలో వ్రాసియున్నారు. „బయటికి అమాయకముగా గనపడు ననేక రాత్రికూటములు సతీత్వము అమ్మబడు, కొనబడు, పైమెట్టుగల కొంపలు."

* * * * *

ఈ ప్రేసుగారింకను నాశ్చర్య జనకములగు విషయముల వ్రాసియున్నారు. „అనేక స్నానపు దుకాణములు (Massage and bath establishments) పైకి నవబడునట్లు గానంతటి మంచివికావు. అని వ్రాసియున్నారు.

* * * * *

ఇదట్లుండనీ! అవనమ్ముదుగదా „హిందూస్థానములోవలె విపరీతపు పెండ్లిండ్లు మా తెల్లదేశములో నున్నవా" అని ఒక్క ఉదాహరణము. నిన్న మొన్నటిదే. పత్రికలలో నిట్లున్నది. రష్యా దేశములో నొక ధనికుడు మొన్నవారము పెండ్లిచేసికొను చున్నాడట. వానిపేరు అలెక్జాండరు జోకబ్. వారి భార్యకానున్న పెండ్లికూతురు వయస్సు ౨౨ సంవత్సరములు మాత్రమే! ఇక పెండ్లికొడుకుగారి వయస్సు ౧౦౫ సం॥ లుండగా ౧౦ సం॥లే యుండెనని తెలివిలేని పత్రికలు వ్రాసెనట. „నేనంత చిన్నవాడను కాను. నావయస్సు ౧౦౫ ఏండ్లు సుమా" యని పెండ్లికొడుకు కోప్పడుచున్నాడు. ౨౨ ఏండ్ల స్త్రీ ౧౦౫ ఏండ్ల పురుషుడు—భార్యాభర్తలు!

* * * * *

„చంద్రరేఖా విలాసములోని „చంద్రరేఖ" ముప్పది యేండ్లవచ్చిన దెన్నడును పరపురుషుని జూచినది కాదు. అని వర్ణించిన జగ్గకవి కొంటెకవి యనుకొని యుంటిమి. ఇట్టివి చూచిన మనము ఆకవి కపటకారము చేసితిమి.

* * * * *

అయితే ౨౨ ఏండ్ల ముసలివానితో పెండ్లి ఏల! యందురేమో, ఆఫ్రికాలోని నీగ్రోలు తమ భూముల సేద్యము చేయుటకు, వంటకు, నౌకరీ చేయుటకు మాత్రమే కొందఱు స్త్రీల పెండ్లిచేసికొనుచున్నారట! లోకములో పనికిరాని వస్తువేది?

* * * * *

అయితే మన ఇంగ్లీషుదొరల దేశములో నెట్లున్నది. అనేక సంవత్సరములు అందరు నగరపు హీనస్థలములలో (Slums) సంస్కార కార్యమొనర్చిన మిసెంటు మాతిగారు మొన్న ఓపిగ్గా నప్పుడు మేయో అమ్మగారి గ్రంథముపై అభిప్రాయము మరింగా నిట్లు చెప్పెను. „ఇంగ్లండులో బాల వివాహము అనేక స్థలములందున్నవి. అచ్చట న్యాయశాస్త్రముల ప్రకారము స్త్రీ ౧౨ ఏండ్లకు పెండ్లాడ వచ్చును." అని

* * * * *

ఇవన్ని యెట్లున్నయుండినను మేయో కన్యక యొక్క మాతృదేశమగు అమెరికా విషయ మేమి? అది అడుగవచ్చును. అమెరికా వైకుంఠము కాదు. అమెరికా స్టేటులో నారి రిపబ్లికు గాను. అమెరికాలో క్రిస్తువు లేడు. సైతాను సంచరించు చున్నాడు. అమెరికా నేరముల స్థానము Crime-ridden అందలి ప్రసిద్ధ పట్టణమగు చికాగో ప్రపంచమందలి ప్రత్యక్ష నరకమని యనబడుచున్నది. ప్రతి సంవత్సరము అమెరికాలో ౧౨౦౦ తరుణ వయస్కులు ఆత్మహత్య గావించుకొనుచున్నారు. నూటికి ౯౦ నేరములు ౧౮ ఏండ్ల లోపలి బాలురచే జరుగుచున్నవి. అన్నిటికన్న మిన్నయిది.

పిల్లల తల్లులైన పెండ్లికాని „కన్యల" లో నూటికి ౪౨ గురు ప్రకారము చదువుకై పాఠశాలకు పోవుచున్నారు. పోటుపై ప్రతి వివాహమునకు ౧౧ సంవత్సరములకు విడాకు లియ్యబడుచున్నవి.

తన సొంత దేశములోనే సవరింపవలసిన విషయములు లెక్కలేనన్ని యుండగా ఇతర వ్యక్తుల మనపై యీగ కృతక ప్రేమ!

* * * * *

దీనికి గారణము మిస్‌మేయో. ఈమె యిదివరకే ఫిలిప్పైన్ దీవులపై యొక గ్రంథము వ్రాసెను. ఫిలిప్పైన్ దీవులవారు నల్లవారు. నీగ్రోలు, కావున స్వరాజ్యమున కనర్హులు. హిందూస్థానము వారంత నల్లవారు కాకున్నను నల్లవారే! కావున వీరును తదితరులవలె స్వరాజ్యమున కనర్హులు!! ఇదియామె యుద్దేశమై యుండును.

* * * * *

ఏది యెట్లున్నను మనము పరాధీనులము. ఈమె మనజాతి నంతయు దూషించుచుగదా యని కోపగించుకొనిన ఫలములేదు. మన బానిసతనపు లక్షణముల మనము మాపుమాపుకొనునంతకిట్టి గ్రంథములు బయలుదేరుచునే యుండును.

భారతీయులారా! మేల్కొనుడు! జాగ్రత!!

ఆంధ్ర దేశ పత్రికలు

ప్రస్తుతాంధ్రదేశమునందు సకల విషయములకు, సంబంధించిన తెలుగు పత్రికలు నూటయిరువది నూట ముప్పదికంటె ఎక్కువ మించనేరవని నా నమ్మకము. వీనిలో దైనిక, ద్వైవార, వార, పక్ష, మాస, ద్వైమాస, త్రైమాస పత్రికలు గలవు. ఇవి బుడగలవలె కుక్కగొడుగులవలె నిమిషములో పుట్టి నిముస కాలములోనే యంతరించునవి. మరికొన్ని యుండిన నుండవచ్చును. కన్నడము, మళయాళములతో పోల్చిచూచిన కనిసము ఆంధ్రమునకు ౫౦౦ పత్రికలైనను ప్రచురింపబడవలసి యుండును. నాగరిక దేశములో ప్రతివ్యక్తియు నొక పత్రికనైనను తెప్పించుకొనవలెను! యూరోపు, అమెరికా, జపానులందు స్త్రీపురుషు లెల్లరు పత్రికలు చదువుచుందురు. వారికదియొక నిత్యకృత్యము. ఆదేశములలో విద్య సర్వవ్యాప్తమై యున్నది. ఎల్లరు ధనవంతులు. మన దేశము ప్రస్తుతమున్న స్థితిలో పత్రికలకైనను తగు ప్రోత్సాహము లేదు. ముఖ్య కారణములు విద్యావిహీనత, ధనాభావము, ఆసక్తి లేకపోవుట. జపానులో 'అసాహి' అను దేశభాషా దైనిక పత్రికకు ౨౨ లక్షల చందాదారులును, ఇంగ్లండు నందలి డైలీ హెరాల్డునకు ౫ లక్షల ౨౦ వేల చందాదారులును కలరు. మన ఆంధ్రదేశమున పట్టుమని పదివేల చందాదారులుగల పత్రిక యొకటియైనను లేదనుట నిశ్చయము. ఉన్న పత్రికలో నైనను చాలా భాగము [illegible] పత్రికలుగా నున్నవి.

హుజూరాబాద

[స్వకీయ విలేఖరి]

ఇచ్చట నున్నట్టి తాత్కాలిక విద్యాశాఖ నాజరులగు మౌల్వీ ఖమరుల్ జమాఖాన్ సా॥ బి. ఏ. గారు ముస్తైబాద ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయ పదవిపై మార్చబడి [illegible] తేదీన తమ పదవిని పర్భాణీ విద్యాశాఖ నాజరులగు మౌల్వీ అబ్దుల్ రహీము సా॥ గారి స్వాధీన పరచిరి. ఇక ముందెవరు ఈ పదవిపై నియోగింపబడుదురో ఇంకను తెలియలేదు. పర్యవసానము చూడవలసి యున్నది.

జాబులు

గోలకొండ పత్రికాధిపతిగారికి:

ఆర్యా!

మీ పత్రికయందు ప్రకటింపబడిన శ్రీ దోమకొండ రాజాగారి "రెడ్డి మహాశయులకు విజ్ఞప్తి"యు, దాని కితరులు వ్రాయుచుండిన ప్రత్యుత్తరము జదివి చూచితిని. శ్రీ రాజావారు, ధనవంతులు బీదలు, పిన్నలు పెద్దలు, అను భేదముంచక, రెడ్డి సంఘమునకు జేరిన ప్రతివారి యభిప్రాయము తెలుసుకొన గోరుటచే, నా యొక్క యభిప్రాయమును గూడ మీ పత్రికా ముఖమున వెలిబుచ్చుటకు సాహసించుచున్నాను.

1 రెడ్డి జాతిలో ముఖ్యశాఖలైన మోటాటి, పాకనాటి, రెడ్లలో వివాహ బాంధవ్యములు గలిగించుటకు శ్రీ రాజాగారు జేయుచున్న ప్రయత్నమెంతయు ప్రశంసనీయము. ఒక మోటాటి పాకనాటి వారియందే కాక, రెడ్డిజాతికి జేరిన శాఖలన్నిటి యందు, రాజులు, దేశముఖులు, పటేండ్లు, కాపులు, అను భేదముంచక, అన్యోన్య వివాహములు జరుప వలయునని యితర మహాశయులిచ్చిన యభిప్రాయము గూడ, అత్యుత్తమమైనదని చెప్పుటకు సందేహము లేదు కాని, మనసంఘ స్థితిని బట్టి చిన ప్రస్తుతమిట్టి యుద్దేశము కొనసాగ నేరదని తోచుచున్నది; ప్రస్తుత స్థితిలో నా యభిప్రాయమును, సులభాచరణీయము (Practicable) గాదని తలంచెదను. గొప్పవారు సామాన్యులు, బీదవారు అను భేదములు లేకుండునట్లు జేయుట సులభముగాదు. ఇట్టి భేదములొక్క మన సంఘములోనే కాదు, ఒక మన దేశమునందే కాదు, నాగరిక సంఘములందును, దేశములందును గూడ గలవు కావున యిట్టి భేదములను నశింపజేయవలయునను ప్రయత్నము అత్యుత్తమమైనదేయయినను, "అందని మ్రాని ఫలముల కాశించుటయే" యగును.

మరియు "వివాహశ్చ వివాదశ్చ సమయోరేవ శోభతే" అని మనపూర్వులు బలికియున్నారు. సమాన స్కంధులలో వివాహములు జరిగిన యెడల శోభించును. ధనవంతుల యింట సుఖముగా బెరిగిన బాలికను బీదవారింటి కిచ్చినచో, ఆమె సౌఖ్యమునకు భంగము కలుగును. అటులనే బీదవారింట బెరిగిన కన్యను, ధనవంతుల కిచ్చినచో, గొప్పవారింట ప్రవర్తించ వలసిన విధము తెలియదు గావున, ఆమె తోడి వారలలో హీనముగా జూడబడును. సములలో వివాహములు జరుగనిచో, యిరుపక్షముల వారికిని యిబ్బందులు గలుగుచుండును. [illegible] కట్టినట్లే యగును.

పాకనాటి మోటాటి శాఖలలో, రాజులు, దేశముఖులు పటేండ్లు మొదలైన వారున్నారు. కాపు శాఖలలో, సములలో వివాహములు జరుగుట సహజమగును. గోనె కాపులు మొదలగు యితర శాఖలలో కాపులు పటేండ్లున్నప్పు, జమీందారులు దేశముఖులు, లేనటుల దోచుచున్నది కావున ఆ శాఖలలో, మోటాటి పాకనాటి శాఖలకు జేర్చుట సమంజసముగా దోచుటలేదు. అంతటి యుత్తమమైన సంస్కారము నాచరణములోనికి దెచ్చుటకు మొదలు, మన సంఘమును, అట్టి యత్యుత్తమమైన సంస్కారమును గ్రహించునంతటి ఉన్నత స్థితిలోనికి దీసికొని రావలెనని యెంచెదను.

శ్రీ రాజాగారు దీర్ఘాలోచన పరులుగావున యీ విషయముల నన్నిటిని గ్రహించియే, ప్రస్తుతము పాకనాటి మోటాటివారిలో మాత్రము వివాహ బాంధవ్యములు గలిగించవలయునను యుద్దేశమును వెలిబుచ్చిరని, నాకు దోచుచున్నది. ఈ యభిప్రాయమాచరణలోనికి వచ్చినచో క్రమ క్రమముగా యితర సంస్కారములనుగూడ ప్రవేశపెట్టవచ్చును.

శ్రీ రాజాగారి యుద్దేశము కొనసాగవలెనన్నను, ధైర్యవంతులగు సంస్కార ప్రియులు ముందడుగు వేయవలెనని యెంచెదను. ప్రథమమున గొప్పవారు మాత్రము యీ సంస్కారము నాచరణలోనికి దేవలయునను మాట, యుక్తియుక్తము గాదేమో. గొప్పవారిలో మొదట నిట్టి వివాహములు జరిగిన పిమ్మట, యితరులు గూడ వారినిజూచి, భీతిలేక, యితర శాఖలలో [illegible] జేసుకొనుటకు సంశయాస్పదము. ధనము గలవారు రేపటికైన ధనము గలవారే యుందురు. రాజులలో యిట్టి వివాహములు జరిగిన పిమ్మట, "గొప్పవారిటు జేసినను జెల్లవచ్చును. మన బోటివారు వారివలె జేయబోయినచో "పులినిజూచి నక్క వాతలు బెట్టుకొన్నటుల" గాదా యని" పెరికివారు అప్పుడుగూడా సందేహపడరు గాదా? ఈ విధముగా "మీరు మొదట ప్రారంభము జేయవలయును. మీరు మొదట ప్రారంభము జేయవలయును" అను వివాదములలో కార్యము ప్రారంభము జేయక, అసమర్థ సంతతితో పూర్వమువలె విడిచి వేయుదురని తోచుచున్నది. గొప్పవారు చిన్నవారు అను భేదముంచుకొనక, యిట్టి యుత్తమ సంస్కారము నాచరణలోనికి దెచ్చుటకుగాను ప్రతివారును ముందుకు రావలెనని యెంచెదను. అట్టివారు ప్రప్రథమమున కష్టముల పాలగుదురనుటకు సందేహము లేదు. కాని సంఘాభివృద్ధి గాంచవలయునన్నచో కొందరిట్టి కష్టముల కోర్చుకొని కార్యము సాధించ సమకట్టవలయును. సంఘాభిమానులలో అంతమాత్రము త్యాగము లేనిచో సంఘము యెన్నటికిని వృద్ధిలోనికి రానేరదు. సంస్కార ప్రియులు, పూర్వాచార పారాయణుల వెత్తివెత్తి [illegible] ప్రశ్నలకును, అన్యాయపు నిందలకును, వెరవగూడదు. తాము జేయుచున్న దుత్తమమైన కార్యమని నమ్మకమున్నచో, అట్టి కార్యమును సాధించి, పిమ్మట కులమునుండి వెలివేయబడుటకైనను సిద్ధముగా నుండవలయును. కులమునుండి వెలివేయబడినచో అట్టివారికి కళంకము రానేరదు. కులమునకే కళంకము వచ్చును. అట్టివారి కీర్తి శాశ్వతముగా నిలిచియుండును. అట్టివారిలో నొకరగు శ్రీ రా[illegible] రెడ్డిగారు ప్రశంసార్హులు. వారివంటి వారే మన సంఘమున కెప్పుడు కొందరు గావలెనని యున్నాను.

శ్రీ రాజాగారి యుద్దేశము కొనసాగించుటకు పరమేశ్వరుని ప్రార్థించుచున్నాను.

చిత్తగించవలయును.

ఇట్లు
సంస్కారప్రియుడు
కటుంగూరి నారసింహారెడ్డి

శుద్ధిసంస్కారము

౨౩౦ క్రైస్తవులు హిందువులగుట

ఐరోపా మహాసంగ్రామము ముగిసినవెంటనే [illegible] నిమ్నజాతులకు భూములిచ్చెదమని ఒక ప్రకటన జేసిరి. ఈ అవకాశమును తీసికొని మన దేశములోని క్రైస్తవ మిషనరీ సంఘములవారు వేనవేలు నిమ్నజాతులను గ్రామముల తరబడి మతములో కలిపిరి. పాదరీ దొరలు ప్రభుత్వపు యుద్యోగీయుల సమీపించి క్రైస్తవులను నిమ్నజాతులే యనియు, హిందూ మతములో నున్న నిమ్నజాతులకు తాము ధర్మకర్తలమని తెలిపి విరివిగా భూమి దరఖాస్తులు జేసిరి. క్రైస్తవ మతములో కలిసిన భూములు నిచ్చునని అనేక వేలమంది ఆదిఆంధ్రులును ఇతరులును గత ఆరు సంవత్సరముల క్రింద ఆమతము స్వీకరించిరి. లక్షల కొలది అమాయకులు అన్యమతము స్వీకరించుట మిషనరీల పోరాటము గాదు. ఈ దీనజాతుల విషయమై హిందూసంఘము పూర్తిగా యుపేక్ష వహించుట వలన ఈ ముప్పు హిందూసంఘమునకు కలుగుచున్నది.

క్రైస్తవ మత స్వీకరణ ప్రవాహము నరికట్టుటకు ఏలూరు నిమ్నజాత్యుద్ధరణ సంఘము పశ్చిమ గోదావరిజిల్లా ఆది ఆంధ్రసంఘము. శుద్ధిసభ [illegible] సంవత్సరములనుంచి ఏకదీక్షతో నిరంతర కృషిసల్పుచున్నది. దేశనాయకులను, ప్రభుత్వ యుద్యోగీయులను దర్శించి మిషనరీ సంఘములకు హిందువులపై ఎట్టి ధర్మకర్తృత్వము గాని ఏవిధమగు అధికారము గాని లేదనియు. నిమ్నజాతుల హక్కు ప్రత్యేకించవలయునని వాదించితిమి. మేము హిందువుల తరుపున పోరాడి భూమి దరఖాస్తులు నొసగి అనేకులకు భూములు, ఇతర వసతులు ఏర్పాటు జేసితిమి.

ఈ భూముల సుడిగాలిలో కొట్టుకొని పోయి క్రైస్తవ మతమును స్వీకరించిన గ్రామములలో చెంచులూరు గ్రామము ఒకటి. ఒక్క కృష్ణాజిల్లాలో మాత్రమే గాక అనేక జిల్లాలలోని ఆది ఆంధ్రపల్లెలు మతములో కలుపబడినవి. గత నెల ౭వ తేది సోమవారము చెంచులూరు గ్రామములో శుద్ధిసభవారి ప్రచారక సమావేశము జరిగెను. శుద్ధిసభ ప్రచారకులు అచ్చట సమావేశమైన మతాంతరులకు హిందూధర్మమును బోధ జేసిరి. ౨౩౦ గురు హిందూమత స్వీకరణ మొనరించిరి. తాడేపల్లిగూడెము సింగళ్ళలో రాయుడు గంగయ్యగారు [illegible] గురు క్రైస్తవులను సంస్కరించి హిందూ సంఘములో చేర్చిరి. మా శుద్ధిప్రచారము ఇంకను అన్ని ప్రాంతములకును మంచి [illegible]తో కొనసాగింప నిశ్చయించితిమి.

సీలం వెంకయ్యా,
ప్రచారకులు శుద్ధిసభ, ఏలూరు
(ఆంధ్ర)

సారస్వత మందిరము

ప్రకృతి సందేశము

కె. రాజయ్యగారు (చెన్నూరు)

తే. గీ. సురభిళములగు నామ్రకుసుమములందు
మధురమకరందమును గ్రోలు మధుపరాజి;
చారు వికసితనవకుసుమ సౌరభంబు
విహరణమొనర్చు నాశాంత వీధులందు;
సరసచూతపల్లవముల చవిఁగొనుచును
వీనులకు విందు గాఁగఁ గోకిలలు మిగుల
నయము గూర్చుచు గాన మొనర్చుచుండు;
నంధకారబంధురమగు నపరరాత్రి,
నెల్లదిశలందు శాంతియె యుల్లసిల్లు;
ప్రత్యుషఃకాలమందున భానుఁ గాంచి
జూచి పద్మముల్ వికసించుఁ జూపు లలర;
శ్యామలాభ్రమధ్యంబున జననమొంది
పరువు వాఱుచునుండు శంపాలతాంగి;
హృదయరంజకముగఁ బ్రకృతి యుకమునందు
శీతలానిలమొల్లడఁ జెలఁగుచుండు;
లలితరాకానిశాకరు రాకఁ జూచి,
సార్ద్రముగఁ బొంగి పొరలుచు సలిలజలధి;
శీకరమిళితజలంబును వేసవటచి
పాలనే త్రాగుచుండు మరాళమొప్పు;
మాతృగర్భమునుండి యుద్భవము నొంది
తక్షణమె నిజజననినిఁ దడవి శిశువు
స్తన్యపాన మొనర్చి సంతసముఁ జాటు;
పశువులను మేపునట్టి గోపాలకుండు
ప్రమిలానంద మయముగఁ బాడునట్టి
మధురగీతికాస్వనములు మారుమ్రోగు;
సరసగంభీరభావ విస్ఫురితమదరు
వాక్యములనల్లి శ్రోత్రపర్వంబు గాఁగఁ
బాడుచుండును సుకవి స్వభావగరిమ.

చాటుధార

శరపంచకము

అవధానుల విశ్వనాథశాస్త్రిగారు

శా॥ కామాభాగ్యపురీ సరస్వతసిజా కాంతుర్ బ్రహ్మాతంబు దాఁ
కేమేనిం దలపోయుచుండు మభిసారిందూదయాకంపన
చ్ఛాయా పాపుర బుద్ధిఁ జిత్తసిగ కోదండాభి యోగ్యంబు గా
సీమల్లీముకుళంబులం దొడుగుమా యానందబీభిల్లతాకా॥

మ॥ మదనా యింక నిశీథమయ్యె శశిసామ్రాజ్యంబులోఁ గీర్తి సం
పదయౌ వెన్నెలలోఁ బతాకలురజః పాళీలలో దీర్ఘికల్
పదనయ్యెన్ ధరియింపు చెంగలువల న్వాతాయనాయాత కా
మిదమంబుల్ దికలంబుగా మగుడ సంసిద్ధంబుగాఁ గేళికిన్॥

శా॥ మారా తూర్పునఁ దెల్లవారె మది సంప్రాప్తింపఁగా మాత్మ జీ
శీ రాజీవములొల్లి యేయుము పయోజాటీక సన్నద్ధాటికా
దూరోద్ధాత పటీపటీర శమనిర్ద్రోర్దండ గండప్రియా
జారామంత్రణ తంత్రకారివగు మాచాతుర్థయామంబునన్

శా॥ చేతస్సంభవ చైత్రవాసరము నిచ్ఛేస్థిత్వముల్ మాని మి
థ్యాతామిస్రపదాంతిమాతికిన జాతంబుల్ బిసంబందునం
భీతిన్ శాసివెసన్ దివామిథునకర్ణీకారికోకోకటీ
కాతాత్పర్యము వల్కఁగా శోకపికకాంతిం బ్రసంధింపుమీ॥

శా॥ కాల్రగీవవిరోధిసీకన నశోకంబయ్యెఁ బాదస్పృశా
డోలాలోలమిళింద బృందవనముల్ దుంఠిపజో త్పాదనాం
గాలబ్ధి ప్రియగాథ సెప్పనడిదంబా బాల చండాలల
జ్జాలేశాపగసర్వకాల రతికిన్ సారింపుమా సమ్మతిన్

దీపావళి

సీ. విపణివీధి విశాల విహితాంగణంబులఁ
గనకనాదంబులఁ గమలకేళి
భవనీసుర శ్రీమహాసూక్త పాఠముల్
బహుపుణ్యహారతిగాన పాండితులును
దటపుణ్యరతి తృప్త విటకనీ రాజనుల్
నీరాజితఘన ప్రణీతచటులు
సూర్యచంద్రోదయ స్ఫురణావిలాసంబు
మధుమత్త విగతాభి మానమతులు

గీ॥ చనిసికందరనగరీ విషాణబాణ
శోణహారాతారణివి సార్వభౌమకోణ
ఘటపటాత్కార చూత్కార పటురహస్యఁ
బలుకు దీపికావళ్యమా వాస్యఁ జూచి.

స్రగ్ధ॥ స్తంభోద్యత్కాంచన ప్రాంతా
స్తనితఘనఘృణాసంవళీ భూతభూమీ
రంభాపుంభావ కేళీ,
ప్రకటటీకటీ ప్రసంపతుల్ బ్రహ్మచారుల్
జృంభాలంభాతి దంభ,
స్మితచతురగతిన్ జేరి సంభావనార్థం
బంభస్స్వేక్షబు న్మాత్మం
బమునదసగమ్ములా యుర్విత పంక్తిమాప్రసిద్ధాంతిక.

౨౫౦౦౦ రూపాయలు మేయో గ్రంథమునకు

వివిధ విషయములు

అధ్యక్ష స్థానమునుండి వచ్చిన యొక విల్లు చెప్పుచున్నారు. "హిందూస్థాన ప్రభుత్వమువారు ఇంగ్లాండులోని ఇండియా ఆఫీసుద్వారా ౫౦౦౦ సవరనులు ఖర్చుపెట్టి మేమోకబ్బగారి "భారతమాత" గ్రంథమును ఉచితముగా పంచి పెట్టించినారు." ఇండియన్ డెయిలీ మెయిల్ పత్రికలో నున్నది. "౫౦౦౦ గ్రంథములు మిస్ మేయో వ్రాసినదాని ఇండియా ఆఫీసుకొని లోకులకు పంచిపెట్టినట్లు తెలియుచున్నది. మరియు నిమెకి గ్రంథరచనయందు సహాయమువారు సాయపడినారట.

రాయల్ కమిషన్

రాయల్ కమిషను 8 గురిచే కమిటీగా నేర్పడి నదనియు, ఆకమిటీకి సైమన్ అనువారు అధ్యక్షుడనియు తెలియుచున్నది. గాంధీయున్నను నాయకులు వైస్రాయిగారి యాలోచనల నొప్పుకొనలేదని యూహింపబడుచున్నది. కాని అరహస్య మేలేదినో యింకను బయలు పడలేదు.

డిల్లీలో ఆర్య మహాసభవారు ఢిల్లీలో నూరేగింపుగా పోవుచుండని పోలీసువారాజ్ఞ యిచ్చినారు ఆర్యులు ఆజ్ఞోల్లంఘనము చేయ యత్నించుచున్నారట.

తుపాను

నెల్లూరులో జన నష్టము

"ఇప్పటి నెల్లూరులో తుపాను వలన కష్టము కల్గినది. సుమారు ౮౦౦ మనుష్యులు ౦౦౦ జనుల వరకు మృతులైరి. అప్రాంతములనున్న గ్రామములన్నియు నూడ్చిపెట్టుకొని పోయినవి. ఆగ్రామములలో నెచ్చట జూచినను శవములు కుప్పతిప్పలు పెట్టుటకు గాని తగినంత మందిజనము కూడ, నచ్చట కలవేరి ఇట్టి ఘోరపతన మొందిన నెల్లూరు పత్తన మిప్పుడెంతయు జాలిగొలుపు చున్నయది"

తుపాను ఇంచుమించు ౮ వేల చతురపు మైళ్ల వైశాల్యముగల ప్రదేశమంతను కలకలేగనదనియు మొత్తము నష్టము ౨ కోట్లవరకును కలదనియు అంచనా వేయబడినది.

కలకత్తా బొంబాయి మెయిలంటుకొనుట
ప్రయాణికుల కష్టములు

కలకత్తా బొంబాయి మెయిలులో ఒకపెట్టె అంటుకొనెను కొందరు కిటికీలనుండి వెలుపల బడిరి మంగళవారము నాటిరాత్రి ౨ గంటలకు పాగ కనపడెను నిద్రలో యుండి లేచి తాళలేక గొలుసు లాగి బండినాపిరి ౫, ౬ గంటలు రైలు కట్టపెట్టి పడియుండిరి ఆపెట్టెలోనుండి ఆరుగురు దిగిన తరవాత పెట్టెయంటుకొని, ముక్కలయ్యెను గాయములు అనేకులకు తగిలినవి. కాలిపోయిన సామాను నష్టమాయెను

మద్రాసు తీరమునందలి తుపాను ప్రబలమైన కష్టమును కలిగించినది. మద్రాసులో మంగళవారమున రాత్రి ప్రయాణమైన మెయిలు బొంబాయి చేరలేదు రైలు దారిలో కట్టలు తెగిపోయినట్లు తెలియుచున్నది.

బి. యన్. ఆర్. వారు ప్రత్యేక రైలును వార్తలను చేరవేయుటకు పంపుచున్నారు.

ప్రస్తుత విద్యా విధానమునందలి లోపములు

సర్ పి. సి. రాయ్‌గారి ఉపన్యాసము

పి. సి. రాయిగారు పాట్నాయందుపన్యసించుచు ఇట్లు చెప్పిరి. ప్రస్తుత విద్యావిధానము విజ్ఞానాభివృద్ధికి తోడ్పడుట లేదు. ప్రతి సంవత్సరము పట్టభద్రుల సంఖ్య యధికమగుచున్నది అందువల్ల నిరుద్యోగ సమస్య తీవ్రరూపము దాల్చుచున్నది గాని మరేట్టిలాభము కనుపడుట లేదు విద్యార్థులు తమ కష్టముతో కూడినపని అగౌరవ కారమైనది కాదని గుర్తెరుగవలెను. పాశ్చాత్య దేశముల సామ్రాజ్య నిర్మాతలవేరులు కళాశాలలయందు విద్య నభ్యసించిన వారు కారని గుర్తెరుగవలెను.

ఆర్య మహాసభ ఢిల్లీలో సమావేశము

ఈ సభకు ౩౦౦౦ సభ్యులు వచ్చియుండిరి. లాలాహంసరాజగారు తమ అధ్యక్షోపన్యాసములో నిట్లు చెప్పిరి. "హిందువులను ముసల్మానులు చంపినను హిందువులు భయపడకూడదు. ఆర్య సమాజికులు మాత్రము ఇట్టి కార్యములు చేయలేదు. ముసల్మానులు సింధు ప్రాంతమందు ౩౦౦ గ్రంథములు ఆర్య సమాజమును, దయానంద ఋషిని నిందించుచు వ్రాసినారు. ఆర్య సమాజము మాత్రమిట్టి యపహాస్య భావముల తమ వారిలో నేర్పలేదు. ఇట్టి దుష్ట గ్రంథములపై సమాజికులు దృష్టి నుంచవలెను.

శుద్ధి విశేషముగల ముసల్మానులకు నచ్చలేదు మసీదుల ముందర వాద్యముల గందఱను మాన్పవలెను. హిందూ నాయకుల ముసల్మానులు చంపిరి. అనేకులు బెదరించు జాబులు వ్రాసిరి. ఇది చాల భయంకర విషయము. అయినను పరిస్థితులను గూర్చి యోచించిన, కష్టముల వలననే మతము వ్యాపించుకొనవలెనని దేవుని సంకల్పముందును. శేఖరాజాను జంపిన ముసల్మాను డేమి లాభము పొందెను. ఆర్యసమాజమింకను వృద్ధి పొందెను శ్రద్ధానంద ఋషిని జంపిన ఫలితమేమి. పూర్వాచార పరాయణులగు కాశీ బ్రాహ్మణులు కూడ శుద్ధి సంస్కారము నొప్పుకొనిరి. హిందూ మతములో సంఘలోపములను బాపికొనవలెను. బాల్య వివాహములు కూడదు. పునర్వివాహములు చేయవలెను. అనాధాలయములు వృద్ధిచేయవలెను. క్రైస్తవ పరమత బోధకులములో బడుదురు. హిందూ ముసల్మానులు తమ తగవులు వదలితేనే గాని దేశము వృద్ధిగాంచదు"

త్యాగరాజ మొదలియారు

శ్రీ శేషాద్రిరమణకవులు

ఈ కవి వ్రాసిన గ్రంథములలో రెండు గ్రంథములు మాత్రము ముద్రితములైనవి. ఒకటి ఛందో గ్రంథము మఱియొకటి సుబ్రహ్మణ్య విజయమను పద్యకావ్యము. ఈ రెండు గ్రంథములనుగూర్చియు కవినిగూర్చియు వినుడు, చరిత్రము ఆంధ్రకవుల చరిత్రము మూడవభాగమునందు గలదు. అందింక నెంతయో చరిత్రము చేరవలసి యున్నది. చిరకాలమీ కవి మహబూబునగరులో రాజకీయోద్యోగమునందున్నాడు వలనను పాండిత్యమును ప్రకటించుకొనినాడు. ఈ గ్రంథరచనను అనుకొనవలెను గాని కేవలము దక్షిణ హైదరాబాదునకు నిజాము రాష్ట్రకవి యనిచెప్పవచ్చును. ఇతని కాలమున ఆంధ్రభాషయందలి గౌరవ ప్రపత్తులు కొన్నియు దనోత్సాహము. దక్షిణాపథ అనన్యసామాన్యము. కల్పనయందును నవీనపూర్వమగు శక్తి సామర్థ్యములు కలవు. వయి రెండు గ్రంథములుగాక భారతముకూడ యొకటి తెలిగించిరి. అందు కొన్ని పర్వములు కీర్తిశేషులగు ఆయుమకొండ వాసులైనను ఆలూరి కుమారాంభారాయనుగారు ప్రచురించవలయునని వంశీయుల వద్దనుండి సేకరించి యొకవిషయముగా కవిజీవితము మఱియున్నమును కలిపి యొకోద్యోగము వ్రాసి గ్రంథాలయపత్రికను బంపిరి. పిమ్మట వారు గతించుటచే నావ్యాసము మాచేతికిచ్చినారు. మేమావ్యాసము బాగుగా పరిశోధించి సవరించి గ్రంథాలయ సర్వస్వములో ప్రకటించుము అప్రయత్నముగా లభ్యమైన కవి చారిత్రక విషయములను గూడ చేర్చితిమి. ఇది దాదాపు పదిరెండు సంవత్సరముల క్రిందటి సంగతి. అదిమొదలు కవి వంశీయులెట నుండిరో తెలిసికొనవలయునని మేము ప్రతిసంవత్సరము పర్యటనమునందు నిజాము రాష్ట్రమునందలి యన్ని భాగములయందును విచారించుచుంటిని. దురదృష్టవశమున మా ప్రయత్నము మొన్నటి వఱకును సఫలము కాజాలకపోయెను.

ఈ సంవత్సరము వేసవి సెలవులలో మహబూబు నగరము మండలములో పర్యటనము చేయునప్పుడు కవి వంశీయులు మహబూబు నగరమునందు రాజకీయోద్యోగులుగా నుండిరనియు వారియొద్ద త్యాగరాజ మొదలియారు రచించిన గ్రంథముల వ్రాతప్రతులు కలవనియు అందు భారతములో కొంత భాగము నరకు చేరలేదు. ఒక దినము మాత్రమే మహబూబు నగరములో నుంటిని గాన నాకు సలుమారు త్యాగరాజ మొదలియారుగారి సంబంధులయింటి కేగితిమి గాని వారి దర్శనము కానందున. తరువాత స్థానాంతరమున కేగుటచే ఆప్రయత్న మంతటితోనే ఆగిపోయినది. ఈ విషయములో మామకొందరు వాసులు, మహబూబు నగరవాసులు శ్రద్ధ గైకొనవలసి యున్నది. మహబూబు నగరవాసులు కవి వంశీయులను విచారించి వారివలన కవిజీవిత సంగ్రహము, గ్రంథముల లోని మాదిరి పద్యములు సేకరింపవలయును. ఆయుమకొండ వాసులు, కుమారాంభారావుగారి కాగితములు పుస్తకములు ఎవరికి జేర్పబడెనో విచారించి అందుగల భారత భాగములు సేకరింపవలయును. ఈక్రమముగా కొన్ని యత్నింతురేని నిజాము రాష్ట్రకవుల చరిత్రమున కొక కవి నొసంగిన వారగుదురు. ముందు దేశములో మేము స్వయముగా విచారింపగలము గాని ఎప్పటికి యిప్పుడే జరుగుట యసంభవము. కావ్య సాధనమున విమర్శించితిమి. భాషాభిమానులు శ్రద్ధ గైకొన ప్రార్థితులు, ముఖ్యముగా మహబూబు నగర వాసులగు పి. మాణిక్యనారాయణ శాస్త్రిగారు విచారింప ప్రార్థితులు.



సర్ ఫిరోజిషా మెహతా

ఆదివారమునాడు బొంబాయిలో క్రీ. శే. ఫిరోజ్‌షా మెహతాగారి ౧౨ వ వర్ధంతిని జరిపిరి. "బొంబాయి పట్టణ నిర్మకుటరాజు" అను బిరుద మందియుండిన నీ భారత పుత్రరత్నమును తగినట్టుగా నగరవాసులు గౌరవించిరి.

ఇతడు పారసీ మతస్థుడు. ఈ పారసీ మతస్థులు హిందూస్థానమునకు ౧౩౦౦ సంవత్సరముల క్రిందట వచ్చి నిలిచిపోయిరి. ప్రపంచ మంతటను వీరిసంఖ్య ౧లక్ష మాత్రమే. ఇంతటి స్వల్పసంఖ్య జనులు గలిగిన పురాతన మతము ప్రపంచమందింకొకటి లేదు. ఈ పార్సీమతస్థులు కొలది సంఖ్యాకులే యైనను వీరు ధనము నందనేమి, దానమునందేమి, విద్యా విశేషములందేమి, భారత దేశ సేవా పరత్వ మందేమి, వీరితో సమానమైన జాతి యింకొకటి లేదు. అట్టి జాతిలో ఫిరోజిషా మెహతా క్రీ. శ. ౧౮౪౫ సంవత్సరములో బొంబాయి నగరములో జన్మించెను. ౧౮౬౪ వ సంవత్సరములో ఎం. ఏ. పరీక్షయందు కృతార్థుడై యతడు ఇంగ్లాండులో న్యాయవిద్య నభ్యసించి ౧౮౬౮ లో బారిస్టరు అయ్యెను. పిమ్మట బొంబాయిలో న్యాయవాదియై ౧౮౭౧ వ సంవత్సర మందొక గొప్ప "బల్యా" కేసులో వాదించి ప్రఖ్యాతు డయ్యెను.

ఇతనికి (మునిసిపాలిటీ) పురపాలక పద్ధతిలో నాసక్తి. మునిసిపాలిటీలను గురించి ౧౮౭౨ లోనే కొంత వ్రాసియుండెను. తుదకు ౧౮౭౩ వ సంవత్సరములో నితడు బొంబాయి పురపాలక సంఘముయొక్క కమిష్నరుగా నియమింపబడెను. ఈ సంఘముయొక్క యధ్యక్షుడుగా నితడు మూడుమారులు ఎన్నుకొనబడెను.

రాజకీయ విషయములలో కూడ నీతడు శ్రద్ధవహింప దొడగెను. ఇతడు తిలకు వంటి అతివాది కాడు. ఇతడు గోఖలే వంటి మితవాది. ఆకాలములో కాంగ్రెసు మితవాదుల స్వాధీనమందే విశేషముగా నుండుచుండెను. కావున ౧౮౮౯ వ సంవత్సరమున నీతడు అఖిలభారతీయ మహాసభయొక్క ఆహ్వాన సంఘాధ్యక్షు డయ్యెను. మరుసటి సంవత్సరము పై కాంగ్రెస్సునకధ్యక్షుడే యయ్యెను. ౧౮౮౬ వ సంవత్సరములో బొంబాయి శాసన సభకు ప్రతినిధిగా నెన్నుకొనబడెను. మఱియు ౧౮౯౩ వ సం॥రములో అఖిలభారత శాసన సభలో సభ్యుడయ్యెను.

ఇతడు విద్యావిషయములందు కూడ శ్రద్ధ కలిగినవాడు. బొంబాయి విశ్వవిద్యాలయము యొక్క సభ్యుడుగా కూడ నుండెను. మఱియు ౧౯౧౫ సం॥రములో దానికి వైస్ ఛాన్సలరుగా నియమింపబడెను.

ఇతడు బొంబాయి పౌరుల పక్షమున రాణిగారికిని చక్రవర్తి గారికిని ౧౯౧౧ సం॥రములో స్వాగత మిచ్చెను. ఇతనికి౧౯౦౪లోనే "సర్" అనుగొప్ప బిరుదము లభించి యుండెను. ఇతడు ౧౯౧౫ వ సం॥ లో గతించెను.

ఈ మెహతా భారత దేశాభివృద్ధికి రాత్రింబగళ్ళు పాటుపడిన మహాపురుషులలో నొకడు. ప్రజలచేతను ప్రభుత్వముచేతను నీతడు సమానముగా గౌరవింప బడుచుండెను. అఖిల భారత జాతీయ మహాసభయొక్క అధ్యక్షత పదవిని పొందుటయే వీరియందలి ప్రజాప్రీతిని వెల్లడించుచున్నది. "సర్" అను నుత్తమ బిరుదమందుటే సర్కారువారికి వీరియందు గల గౌరవాతిశయము వెల్లడి యగుచున్నది. ఇత డనేక విషయములలో భారతీయులకాదర్శపాత్రుడు. ఇట్టివానిని స్మరించుటలో బొంబాయి తన యుత్తమపౌరుని గౌరవించుటయై యున్నది.

రయ్యత్ పత్రిక

హైదరాబాదు నగరమునుండి గతగురువారమునాడు శ్రీయుత నరసింగ రావుగారి సంపాదకత్వమున "రయ్యత్" అను పేరుతో నొక ఉర్దూవార పత్రిక వెడలినది. పత్రిక స్వరూపమునందు వలెనే విషయము లందును నాకర్షణీయముగా నున్నది.

హైదరాబాదులో ప్రజావసరములను ప్రభుత్వమున కెరిగించు నట్టివియు, సాంఘిక వైజ్ఞానికాభి వృద్ధిని గలిగించు నట్టివియునగు పత్రికల యవసరము చాల గలదు. హైదరాబాదు నగరము ఆంధ్రులచే నిండినట్టిది. హైదరాబాదు రాష్ట్రములో నాంధ్రుల సంఖ్య మొత్తము జన సంఖ్యలో సగమున్నది. ఆంధ్రుల యాశయములను, నాంధ్రులైన సంపాదకులు వెల్లడించ గలరని నమ్ముచున్నాము. మఱియు నిచ్చటి ఉర్దూ దినపత్రికలలో సహితము లభ్యములుగాని ప్రజా ప్రబోధ కరములగు నుత్తమ వ్యాసము లందుండునని నమ్ముచున్నాము. ప్రథమ సంచికయందు శ్రీయుత కేశవ రావుగారును, నింకొక హితైషియు, మన రాష్ట్రపు విద్యా పరిస్థితులను గుఱించి వ్రాసి యున్నారు. ఇదే ప్రకారము మితర సమస్యలను కూడ బాగుగా నీ పత్రిక చర్చింప గలదని యూహించుచున్నాము.

రాష్ట్రవాసులందఱును నీ పత్రికను నాదరించుట మంచిది. ఇచ్చటి ఉర్దూదిన పత్రికలు సాధారణముగా ౪ పుటలుండును. ఇది వారపత్రిక; ౧౨ పుటలు గలది. విషయములందు గాని, పుటల సంఖ్యయందుగాని దిన పత్రికల పోల్చిన నిది వానికెందును దీసిపోవునది కాదు.

ఈ పత్రిక వెలువరించిన శ్రీ నరసింగ రావుగారు ప్రశంస నీయులు. పత్రిక చిరకాలము వర్ధిల్లును గాక.



కాలమాననివేదిక

నవంబరు ౫ వ తేది కంతమగు వారమున రాష్ట్రమంతటను వర్షము కురిసినది. ఆలంపూరు (౨.౭౫) అమరాబాదు (౬.౨౭) సూర్యాపేట (౫.౫౪) దేవరకొండ (౫.౦౯) బాగాత్ (౪.౯౫) మహబూబునగరు (౪.౭౦) ఇంచులు కురిసినది సగటున ౧.౭౦ ఇంచులు. పునాస పరికోతలు, జరుగుచున్నవి. నాందేడు, మహబూబునగరు, వరంగల్లు జిల్లాలలో అచటచట పశువ్యాధి కలదు. గోధుమలు, బియ్యము, జొన్నలు జిల్లాలలో రూపాయికి ౩౪, ౯ సేర్లును, రాజధానియందు బియ్యము జొన్నలును రూపాయికి ౫, ౯ సేర్లును, విక్రయింపబడుచున్నవి. క్షామనివారణ పనులయందు నిత్యము ౫౪౭ మంది పని చేయుచున్నారు.

స్థానిక వృత్తాంతములు

హార్వీగారు

కెప్టన్ హార్వీ గారు హైద్రాబాదునుండి వెడలి పోవు సందర్భమున నవంబరు ౫౹ తేదీనాడు అంజుమనె ఇత్తెహాదీ సభ్యులు వారికి విందుచేసిరి.

ప్లేగు

సికింద్రాబాదులో శుక్రవారమునాటి రిపోర్టు ప్రకారము ౯ గురికి ప్లేగుతగిలి ౮ చనిపోయిరి.

బాదముఘాటు నందలి దర్గాలో పైగంబరు గారి జన్మదిన సంబంధపు గొప్ప ఉపన్యాసము జరిగెను. అప్పుడు సుమారు ౧౫వేల ముసల్మానులు కూడియుండిరి. సాయంకాలమునుండి జరిగెను. డేరాలు వేసియుండిరి. ఎలెక్ట్రిక్ దీపములు మైదానమంతయు చెట్లమీదను వెలిగించియుండెను. శ్రీ నిజాము ప్రభువుగారు ౭ గంటలకు దయచేసిరి. మౌల్వీ అబ్దుల్ ఖదీరు సా॥ గారు పైగంబరు మహమ్మదుగారి గుణములను గురించి ఉపన్యసించిరి రాత్రి ౯ గంటలకు సభ ముగిసెను.

శ్రీ ప్రభువుగారు మహమ్మదు సిరాజొద్దీన్ ఖాన్, మహమ్మదు రియాజొద్దీన్ ఖాన్ అను నిరుపేదలకు యావజ్జీవమునకు ప్రతినెలకు ఒక్కొక్కరికి ౧౦ రూపాయిల ప్రకారమిచ్చుటకు ఆజ్ఞ ఇచ్చినారు

మాసిన దర్జావకీలుల పరీక్షకు కూర్చునువారికి ౧౦ రూపాయిలకు బదులు ౨౦ రూపాయీలు ఫీసు ఇచ్చుట కొజ్ఞయైనది.

వై తెలుగాను లక్ష్మీపేట మునిసిపుగారి సెలవులో శేషాచారిగారు మునిసిఫ్‌గా నుంకుల కేర్పాటయిరి.

తపాలశాఖ

౧౯౨౯ ఫసలీలో ఈ శాఖకు [illegible] ఆదాయమును [illegible] ఖర్చును, [illegible] లాభము కలిగినది.

క్వాడ్రాంగులర్ క్రికెట్

సికింద్రాబాదు నందీనారమున నాలుగు జాతుల క్రికెట్ పోటీ పందెము జరుగుచున్నది. దీనిని దర్శించుటకై ప్రభుత్వ కార్యాలయములును, పాఠశాలలును, ఉదయము [illegible] నుండి ౧౨ గంటలకే తెరువబడు చున్నవి. మొదట పార్సీ వారికిని, యూరోపియనులకును పోటీ జరిగినది పార్సీవారే గెలిచిరి హిందువులకును మహమ్మదీయులకును పోటీ జరుగుచున్నది.

శిశాగారము

[illegible] తెలిమింలను హుశిమంతి రావుగారు గత సంవత్సరము [illegible] సంవత్సరము [illegible] నియమితులైరి.

హాస్యలత

నాగురించే

భార్య—మోహన్! నాగురించి పిల్లలు గురించయినా ధ్యాగుడు మానెయ్యకూడదూ!

మగడు—బలె! ఎవరు చెప్పేరు నీకు? నీ గురించి పిల్లల గురించి తాగుతున్నాను! నాగురించే తాగుతున్నాను.

న్రమత

అతిథి—ఏమండీ ప్రొఫెసరుగారూ! మీ కుటుంబంలో ఎవరైనా ఘనమైన సంబంధం చేసేరండీ.

ప్రొఫెసరు—అవునండీ! నా భార్య చేసిందండీ.

శ్రద్ధగల పనివాడు

మేనేజరు—ఏమోయి వెంకయ్యా! ఈ వారంలో మూడుసార్లు ఆలస్యంగా వచ్చేవ్ తెలుసునా.

కంపోజిటరు—లేదండీ! ఎప్పుడూ టైము చూస్తూ ఉండే దొంగ సంపాదకు కానండీ

ఘనతకు ప్రయత్నం

రైలు ప్రయాణికుడు—ఏమండీ మీ పేరేదో పోలీసు వారపత్రికలో చూసినట్లుందండీ! మీ పటం కూడా అందులోనే చూసినట్లుందండీ.

వ్యక్తి—అవునండీ! ఎన్నోసార్లు అందులోనే నా పటం పడ్డాదండీ.

ప్రయాణికుడు—అయితే ఏమిటా కార్యం బంది పోటా? హత్యా?

పేరుమహాత్యం

పోలీసు జవాను—(ఒక చేపుస్తకం తీసి) పేరు?

మోటారు ప్రయాణికుడు—సయ్యద్ అహ్మద్ ఇబ్రహీమ్ రజాక్.

పోలీసు జవాను—(పుస్తకము మూసి) ఇక చాలు రెండోసారి నీ పేరు వ్రాసేటట్లు ప్రవర్తించకు.

తనఒక్క స్నేహితుడు

మొదటివాడు—ఆతనం జేబి[illegible] సిట్టను. ఎవరూ ప్రేమించరు నన్ను.

రెండవవాడు—నీవు [illegible] ఒకర్ని ప్రేమిస్తావు

మొదటివాడు—ఎవరు చెప్పవా?

రెండవవాడు—మరెవ్వరుంటారు! నీవు నిన్నే

అది నావని

రాబర్ట్స్—ఓరె చార్లీ ఎప్పుడైనా మేరీని ముద్దుపెట్టుకున్నావురా?

చార్లీ—(బిగుసుకొని) నీకెందుకు? అదినా సొంతపని.

రాబర్ట్సు—నిజంగానే? ఎంత జీతం?

గొప్ప విచారము

„ఏమిరా బాబూ! ఎందు కేడుస్తున్నావ్?“ అని పలకరించింది తల్లి, ఏడుస్తూ బడినుండొచ్చే చిట్టిబాబుని.

చిట్టిబాబు—పస్టు మార్కులు ఒచ్చేవాళ్లకి మా మాస్టరు ఒక అణా యిస్తాడు. అది పోయింది.

తల్లి—పోనీ! ఏమవుతు ఇండుఅణా తీసికో! కాని అణా ఎట్లా పోయింది.

చిట్టిబాబు—పస్టుమార్కు రాలేదు కోబట్టి.

వాగ్దానము

ప్రేయసి—సింహా! నాకెంత విచారంగా ఉందో నీకేం తెలుసు? నీ వాగ్దానం నిలుపుకో లేకపోయినావు కదా!

నరసింహం—సరవా లేదు కథలం! ఇంకొక వాగ్దానం చేస్తాను కదూ! భయమేం?

చేయుగల మగడు

రాత్రి వాళ్లిద్దరు కొంచెం పోట్లాడుకున్నారు. తెల్లవారినట్లు. అయిటు సుఖం తప్పి పడుకున్నారు. బాగుండదు గదా అని తెల్లారి పలకరించేడు

మగడు—ఒసే! ఏం కూరే!

పెళ్లాం—సింగిసాకం జిలకర్ర

మగడు—భేష్! భేష్! దివ్యంగా ఉంటుంది. పోని నువ్వది తీసికో నాకొక ఆవకాయ పేశు చాలు.

జాలిగుండె

సుబ్బమ్మ—రంగమ్మ హృదయం ఎంత మెత్తనిదమ్మా! ఎంతజాలిగుండె.

పుల్లమ్మ—అవునమ్మా! ఇతరులకష్టాలు చూసి ఊరుకోలేదు. ఊరంతా చెప్తూవుంది.

భేదము

అబ్బాయి—నాన్నా! నాన్నా! కొండకి, మాత్రకీ, భేదమేంటి!

నాన్న—ఎంటో బాబు కొండ ఎత్తుగా ఉంటుంది. మాత్ర గుండ్రంగా ఉంటుంది. అంతేనా?

అబ్బాయి—అబ్బే! కాదు నాన్నా కొండ ఎక్కడం కష్టం మాత్రమింగడం కష్టం

అంతకష్టంరాదు

నాన్ను కొత్తగా పెళ్లిచేసుకున్నాడు. అదాయం ఆట్టేలేదు

మగడు—లేకే! పరిస్థితులు బాగుపడక పోతే, మీ నాన్నగారింట్లో మలమమాతోతూ ఉంటే చూచి ఉండగలవు!

భార్య—లేదండీ! నాన్నకి దృష్టి మాంద్యం.

సంతోషం

కవి—ఏమోయ్ నా పద్యాలు నువ్వు చూస్తునే ఉంటావ్ నా అభిప్రాయం గిరించి చూసేవ్ నీ అభిప్రాయమేమిటి.

స్నేహితుడు—ఏమీ లేదు. నీ పద్యాలొఖరయినట్లు నాకే సంతోషం, బీ;

గ్రామ సమాచారములు

మెదకు

(స్వకీయవిలేఖరి)

ప్రకృతి విజృంభణము

క్రిందటి బుధ గురువారములు రెండు దినములును దుర్దినములు—నిరంతర మేఘాచ్ఛాదితములు. ఆకసము చిల్లుపడినటుల మింటినుండి నొకటే వర్షధార నిముస మెడతెరిపలేదు. ఒడలు జల్లులు పడునటుల ఉలిగాలితో మొదలై గురువారమునాడు ప్రచండ మారుతముగా ప్రబలినది. ఆరెండు దినము లెవరింట వారే. నిమిష వ్యవధిలేక సంతతము జరుగుచుండు వివిధ వ్యాపారము లారెండు దినములు స్తంభించి పోయినవి. ఒకరిసంగతి యొకరికి తెలియలేదు. కలకలమనుచు వీధుల బోవు జనమునకు మారు పైనుండి పడుచుండెడు వర్షధారలచే జలజలమని ధ్వనులు జేయుచు ప్రవహించుచుండెడు ప్రవాహమే కానవచ్చెను. మాయూరి లోకల్ఫండు శాఖవారికి విధిని స్వల్పకాలమునకు చెప్పుటకో యనునటుల బాడుగొనల రోడ్లు టోకుటోకుటిగా గూల్చివేసెను. ఒక మారయిన నుణువలేదు. గభీర హృదయులు మేల్సాయము నపు డరచుటయును గనుట కొంతటయు జేయునుగదా! ప్రకృతియంతయు బహు రూపాలోకన భీకరమయి దర్శనావహమై యుండెను. పంచభూతములు ప్రశాంతములయి యుండిన మానవుని పురుషార్థ ప్రాధాన్యమే నిర్ధారితమయి యాసర్వ శక్తి నయుని యస్తిత్వమును గురించి విచారించు వారుగదుటనుడు. కాన ప్రకృతి ప్రళయ భీకర స్వరూపమును ధరించి యపుడపుడా సర్వేశ్వరుని లీలాస ప్రకటన గావించును.

అత్యంతలాభములు

శుక్రవారమునాడు గాలి తగ్గెను గాని వర్షము మాత్రము జల్లులు జల్లులుగా గురియుచునే యుండెను. ఈవర్షములు రెండు విధముల లాభకారులైనవి. ముంగారు వరిచేలు కోయబడి యుండుటచే వానికి నష్టము గలిగింప కుండుటయు, వెనగారు పైరుల కవసరమగు నీటినిచ్చుటయు. ముందు కృషికర్మలకు చెరువుల నింపుటయు మొదలులాభము. రెండవది నానాత్వముచే దురవస్థపాలై నాస్తికత్వమునకు సామీప్యమును బొందియున్న ప్రజలకు నీతిబోధ. మేఘమునకు గాలి సాయపడెనో, నీరంటికి నేలలు వాపలు దోడై యొక్కడెక్కడి నీటిని గొనివచ్చి బెదరించెను. వృక్షములు నోడలు బలముగలిగిన పటిమగు ప్రకృతి కుపకరణములయి మానవుల భయపెట్టెను. పైనుండి గాలి వానలు క్రిందినుండి చెట్లు, నేలలు మొదలయిన వొకట్కమారై కపటత్వముతో పోహరించి మానవుని గర్వ భంగమొనరించి, వృత్తి, రూప, విధుల శాశ్వతముకాను నవనిధముయున్నవని దెలిపించి తమ యనంతశక్తి బాహుగలుగుటను ప్రకటించెను. మరల మానవుడు స్వస్థుడై తన విరక్త కర్తవ్యమును స్మరణకు దెచ్చుకొనెను. తిరిగి తనలో తానే లజ్జించుకొనుచు పవిత్ర భక్తి భావములతో శనివారమున నలువెంట తెమలికొని యమోఘ స్వార్థపరత్వ విషయములు గలయీ ప్రపంచ జీవితము నిష్ఫలమ్మనముగా గడుపజాలడు. అందువలనే యిట్టి విజృంభణ లప్పటికప్పటికి దప్పనివైనవి.

మంజరీ యాత్ర

శుక్రవారమునాడు ఇత్తెగిషకా సూపరింటెండింగాఫీసు వారెల్లరు మంజరీ వద్దకి గణపురము వద్ద కట్టబడిన ఆనకట్ట జూచుటకై దమ స్నేహ బృందముతో నేగిరి. ఇంజనీయరుల ప్రశంసాపాత్రమయిన కార్య ప్రకటనను గాంచి యబ్బురపడునటు కనిరో వారు లందరికి ముందుగనే నాలుగు బండ్లను సిద్ధపరిచిరి, ఆయున బండ్లమను మ్యూల కొరకు బండి తినుబండారముల కనుకొనిరి. జనము పదిబండ్లను సిద్ధమయ్యెను. పిలువబడిన పెద్దలు అసలు శేరమునకు బిల్లా జెల్లా కొసరుగాను బయలు దేరిరి. తిను బండారముల బండికి మాత్రము ప్రవేశము గలుగలేదు. సరేయని బయలుదేరిరి. ప్రిఫరెన్సు రైట్ ప్రయోగించి కొందరు బండ్ల నాక్రమించి కొని మిగిలిన సీట్లను మెంబర్లకు నామినేటు జేసికొనిరి. తక్కినవారందరకు నాటి ప్రకృతితో సానుభూతి జూపించుచు మ్రింగలేని వెడలగాయలేని యసమ్మతితో నడచిరి. గమ్యస్థానము మైలున్నర యుండగా గొందరు దిగి యిప్పటికి నిండు వైభవముతో వెలుంగు మండికే వెలుంగు లేత వెన్నెలల నార్ద్రమయిన ప్రకృతి సమీక్షణాభిలాషముచే, వడువ వలసిన పాయంకాలమున గూరుచుండుటచే గుట్టు బట్టిన కాళ్లనొప్పుల బిఱ్ఱ సాంకు మనుగు వరచి వెనుక వచ్చుచుండిన వారికై బండ్ల నగము దాటిసే గిరితిమని ప్రకటిత ప్రభుత్వమున కిందియున్నపై గల దయబోలిన దయతోడి ప్రొమాటిక్ సత్వముతో బలికిరి. చిట్ట చివరకెట్లో గమ్యస్థానము జేరి. భోజనాదుల గావించుకొని యెవరికిష్టమయిన గోష్ఠినివారు ప్రవేశించిరి. కొందరు భజనసేయుట కొందరు హరికథా కాలక్షేపము, కొందరు పైకముతో పేకయాట మరికొంద ఱవటికి వచ్చుటలో దమకు గలిగిన యవ్యాయమును గడించుకొనుట, పిల్లలతో బాటు కొందరు నిద్రబోవుట. మొత్తముమీద సెల్ల రెటులో వేగించిరి. కాలకృత్యము దీర్చికొన యుగాజ సెలవిచ్చి. అకాలమున దమకంటబడిన దెల్లను జూడక తప్పనది కాదు. లేగదూడల నింటియొద్ద వదలి వచ్చిన యావులవలెనే యుష్మాకాఫీలు చల్లారి పోవునని యెల్లరును బయలు వెడలిన బస జేరిరి. కడుపులో జల్లబడిన మీద యెవరి వారికి వారు పోయిరి. ఏర్పాటు లన్నియు పెట్టి మీద చేసికొనినవారు చేసికొనిన నేరమునకు గాభిపోయెక దప్పనదిగా(?) యనిన యున్నవి తెలిపిష్టమయిన జేర్పుటకు వంతటుంచ బాపై బయలు లీడుచుండెను కొంత సేపైనమీద నటుపోయి యిటుబోయి యెందరు వచ్చిరోగాని యున్న పూర్ణాదివి ప్రకటించుచు నాదరెయ్యె. ఏలయన వారి తిను బండారముల బండి వచ్చినదంత లేదయ్యె. పులుపు డిన్న మొగములతో నటునిటు దిరుగుచు నంతయుయింటికి పోవను నే సుబుద్దినాడే వచ్చి నర్కరించెను పాటరుస నేవిమున్నవారు క్రమరజాలమే యెరుగు మాడి టికి ప్రసాదము జేసిరి. ఏది యెటులయినను బండ్లు లభింప లేదనియు, బండ్లు గొరక లేదనియు నసంతృప్తి మాత్రము ప్రకటింపబడెను. ఇవిష్మిన్యాను మీది భక్తియో యింద్రాల్లమీద భక్తియో గాని యీ సభ్యులము నిందకొందఱును జేసిరి.

రాక పోకలు

చింతోలినుండి హామిదుఖాన్ సా॥ తహస్సీలు దారుగా రిచటికి మార్పబడి వచ్చిన మొన్న శనివారమునాడు దయసేయగానే సామాన్య తంతుల నెల్ల జరిపిన తరువాత ఆక్టింగు తహస్సీలుదారుగానున్న శ్రీయుత చెప్పూరి లక్ష్మీ నృసింహ రావుగారి వలన చార్జి గైకొనిరి.

ఊరి గౌరవము

గోడకే చెప్పును మాయూరికి నాలుగు దిక్కులను గూడ కల్లు సారాయము దుకాణములు దాటిదే ప్రతివాడు నూర ప్రవేశింప వలయును మదిరాదేవి శక్తిని సేవించి తజ్జనితానంద డోలాయమానులగుచున్నవారు కంటబడుదురు. ఈ దృశ్యగ్రామ మధ్య ప్రజల కనుతలు దర్శనీయ మనితోచక గౌరవ భక్తులకంటుబాటులో నుండుటకో యూరి నాభిస్థానమున నొక మధిర విక్రయశాల పెద్ద యింటియందుంచిరి. దీని కెవ్వరికి నభ్యంతరము లేదు. ఏలయన యూరి గౌరవము ప్రవేశించు నప్పుడే యందఱును దెలిసినదని వారి యభిప్రాయము.

పురపారిశుద్ధ్యము

మొన్న గురిసిన వాన దయచేత బజారులలో ప్రవహించిన మహా ప్రవాహముతో గలసి బాలదుల మురికినీరు, మురికి గుంటలనీరును గలసి పొర్లుటవలన గాని వాని వలన గలుగుచుండిన యసహ్యతకై లోకల్ఫండు వారెంతయు బాధ్యులు గావలసి యుండెడువారే. దారుల ఖాత్రులయందు తెరవు నలవాటు వకు మాకరముల సౌకర్యము లేకుండినవో ప్రజలెంతయు బాధ్యులగుచుండెడువారే. ఈయూర గొందఱు అన్య గ్రామవాసు లయిన ధనికు లిండ్లు కట్టించు నుద్దేశముతో స్థలమును చాల కాలముక్రిందట గొనియుండిరి. కాని యీ గ్రామాభివృద్ధి నీతి సంగారెడ్డి జిల్లా ప్రధాన స్థలముగా జేసినది మొదలు నేతి బీరకాయ వంటిది కాగా వారి భూముల మరల కొనువారు గాని వారి యభిప్రాయ పూర్తియగుట గాన్పించుటలేదు. అయినను వారి పూర్వమున వెంద్రులో దెలిపినవారు దెలుపగనివారు నప్పాత్రులు నేఘాత్రులు దెల్లవారక మునుపే యవసరముల దీర్చుకొను చున్నారు. ఈ విధమున మాయూరి పౌరభ్రమున కెదురులు లేద్యము కుండును.

వర్ణాశ్రమధర్మము

గాంధీగారి అభిప్రాయము

వర్ణాశ్రమ ధర్మము హానికరము కాకపోవుట యేగాక హిందూ మతమునకు మూలాధారములలో నొకటి గూడనై యున్నదని నేను మరియొకసారి తెలుపుచున్నాను. ఇప్పు డాధర్మాచరణము వెనుకటి వలె సమాజస్థితిలో నాచరింప బడుటలేదు. చాల సాంకర్యములను చెందినది. విమర్శకులకు దాని శుద్ధ స్వరూపము యెట్టిదో తెలియదు గాన యిప్పటి సంకర ధర్మమే నిజ స్వరూపమని భ్రమించు చున్నారని నేను తలంచెదను. ఇదియొక్కటి గొప్ప పొరపాటు. వారీ పొరపాటును చేయక యిపుడు కలిగిన సాంకర్యము తొలగించుటకు పూనుకొని నన్ను గూడ పిలిచిన చో నేను వారి పతాకముక్రింద చేరి సేవచేసియే యుందును. వర్ణాశ్రమ ధర్మము భగవన్నియమములలో నొకటి. ఆనియమములను మనము గ్రహింపగలిగినను మీరినను మన పూర్వులెట్లు వానికి విధేయులై యుండిరో అటులే మనముగూడ విధేయులమయి యుండక తప్పదు. ఆకర్షణ నియమము (గ్రావిటేషను) న్యూటను కనుగొనక పూర్వముగూడ నది అమలులోనే యుండెను. భగవన్నియమము లనుల్లంఘనీయములు. వాని నుల్లంఘించినచో శిక్ష తప్పదు. వర్ణాశ్రమ ధర్మము నుల్లంఘించుట వలననే యిపుడు ప్రపంచమున భారతాది సకల దేశములు నీ దుర్దశకు పాల్పడి యున్నవని నమ్మకము నాకు నానాటికి బలపడుచున్నది. నేడు హిందూ మతము హీనస్థితి యందుండుటకు కారణము వర్ణాశ్రమ ధర్మోల్లంఘనమే గాని వర్ణాశ్రమ ధర్మానుసరణము కాదు. భూలోకమున మానవుని కర్తవ్యమును విధించునది వర్ణాశ్రమ ధర్మమే. మానవుడు జనించుట ధనార్జనమునకును భోగములకును సాధనముల నన్వేషించుటకును కాదు. పరమేశ్వరుని అచింత్యాద్భుత శక్తిని గ్రహించుటకు తన సర్వశక్తులను వినియోగించుటకే మానవుడు జనించు చున్నాడు. కావున నతడు తన వంశమునకు పూర్వు లనుసరించెడు ధర్మమునే అనుసరించుట విధియగుచున్నది. ఇదియే వర్ణాశ్రమ ధర్మము గాని మరేదియును గాదు. వర్ణాశ్రమ ధర్మమును తృణీకరించుట సాధ్యమును వాంఛనీయమును అవసరమును గూడ కాదు. హిందువులలో హెచ్చునుండి ధర్మోల్లంఘన మొనరించు చున్నారను కారణము [illegible] పవిత్రస్వరూపము వదలిన వర్ణ విభజనమునకును, యిప్పుడున్న వర్ణ విభజనమునకును హస్తిమశకాంతరము న్నది. వర్ణధర్మము అస్పృశ్యతను సమర్థించి [illegible] గూడ నుండలేదు. వర్ణధర్మమున నొకవర్ణము గొప్పది మరియొకవర్ణము తక్కువది [illegible] మాత్రము లేదు. కోటికొలది ప్రభువులు [illegible] అవమానించు చున్నారను కారణమున

నన్ను జగద్గురుని పరిత్యజింప దగునా? కావున యిపు డున్న అధర్మవర్ణ పద్ధతిని నిర్మూలించుటకు వారందరును నాతో పాటు సన్నద్ధులు కావలెనని నేను కోరెదను. మీరటుల చేసినచో హిందూ మతమును విడనాడుట కట్టి కార్యమును లేదని [illegible] మీరే గ్రహింపగలుగుదురు. ఇట్టి కలిగిన బ్రాహ్మణుల సమ్మతమును అస్పృశ్యతా నివారణమునకు [illegible] హిందూ సంబంధమును కల్పించునదియే నేను నమ్ముచున్నాను

భయంకరమైన జలజంతువులు

పూర్వపు కథలయందును, గాథలయందును భయంకరమైన వింత రూపములు గల జంతువులను గూర్చి వినియున్నాము. కాని యవియన్నియు కట్టు కథలనియు, ఆ భయంకర జంతువు లన్నియు కృత్రిమములు — కేవల కల్పితములనియు భావించు చున్నాము. కాని పురాణములందు పూర్వ కథలయందు వర్ణింపబడినవంటి ఘోరాకారములు గల భయంకర జంతువులు ప్రపంచమునందున్నవని కొంతకాలమునుండి తెలియనగుచునే యున్నది. అర్ధశతాబ్దమునుండి వీనిని ముఖ్యముగ సముద్రమునందున్న వానిని గూర్చిన వివరము లనేకములు బయట పడినవి. అందుచే పూర్వపు గాథలలో గూడ నిట్టి భయంకర జంతువుల యభివర్ణనమునకు కొంత యాధారము లేకపోలేదని తెలియ నగుచున్నది.

సముద్రపు సర్పము లున్నవనుట కేవల మసత్యమని తలంపబడెను గాని యవి యున్నట్లు ధ్రువమైనది. ఈ సర్పములు భూమిమీదనుండు సర్పములకన్న నెక్కుడు విషజంతువులు. కొన్ని తోడేళ్ల వలెనే జంతువులను కబళించుకొని పోవుచుండును. సముద్రపు దయ్యములను మరియొక విధము జంతువులు కూడ సర్పముల వలెనే భయంకరమైనవిగా నున్నవి. ఎనిమిది అడుగుల పొడవుండు సముద్రపు గోవులను వేరు [illegible] పురాణములందు చెప్పబడిన సముద్రపుకన్యలట్లుగనే తోచును. ఇవి మనుజులవలెనే తమ బిడ్డలను కరముల యందిడుకొని చనుగుడుపును. ఇక తిమింగలములను గూర్చి చెప్పవలసిన అవసరమే లేదు. వీనిలో నొక విధమైనవి ౭౦ అడుగుల పొడవును, ౪౦ అడుగుల లావుగను (చుట్టు కొలత) నున్నవి. ఇట్టివాని శరీరమును సయితము తన డెక్కలతో చుట్టి పట్టగల కటిలు చేప యెంతటి భయంకరమైనదో వివరింప శక్యముగాదు. ఇదిగాక పక్కులను తెల్లటి చేపలును, పులు లనబడు పాము చేపలును సముద్రపు గబ్బిలము లనబడు రాక్షస జంతువులును నింక నెన్నియో సముద్ర గర్భమున గలవు. పులుల వంటి పాముచేపలు కొన్ని ౨౦ అడుగుల పొడవు కూడ నుండి మిగుల భయంకరముగ నుండును. సముద్రపుగబ్బిల మింతకన్న భయంకరమైన రాక్షసజంతువు. ఇయ్యది రెండుటన్నుల బరువువరకు కూడ నుండును. పులికన్నను, కాల సర్పముకన్నను విషజంతువు. దీని తోకను అడుగు పొడవున తెల్లటి దంతపు ముదిమ వంటిది యుండును. ఇది దీనితోనే తోక వాడించుట మూలముగా జంతువులను వేటాడుచును ఈదుచును గుచ్చుకొనుట తోడనే అందుండి [illegible] విషము కన్న అపాయకరమగు విషము గాయములో ప్రవేశించి ఆరు నిముసములలోనే గాయము తినిన జంతువు ప్రాణము పోవును. తిమింగలములలోనే యింకొక విధమైన విషపు దంతములతో నొకల అడుగు భాగమును బద్దలు చేయగలవు. సముద్రపు బాణము లనబడు కొన్ని జంతువులు మానవాహారము కొరకై ఓడలను వెంటాడించును. ౧౮౨౨ వ సం॥లో కొందరు ఇటాలియను చేపల వ్యాపారులు మారుతు చేపను తమ వలలతో పట్టుకొని లాగగలిగిరి. దానికోర రెండడుగుల వెడల్పుండెను గాని అందు నాలుక గాని పల్లుగాని లేవు. ముక్కుపై మాత్రము ఏనుగు దంతమువంటి కొమ్మొకటి యుండెను. కొన్ని వత్సరముల క్రితము పెద్ద ఏనుగుకన్న ఏడు రెట్లధిక బరువు తూగు నొక భయంకర సముద్రపు జంతువు ఫ్లారిడా తీరమున సంహరింపబడినది. మూడు అంగుళముల దళసరిగ నున్న దీని చర్మమును కోసి పొట్టచించగా అది భక్షించి యున్న [illegible] రెండు [illegible] బరువుగల [illegible] ౧౫౦౦ పౌనుల బరువు ఉన్న ఒక నల్లని చేపయు, ఇంక ననేక జంతువులును బయట పడినవట.

౧౯౩౨ వ సం॥లో పెనామా సంధిలోని క్రిష్టబల్ రేవులోనికి వచ్చిన తిమింగలము బ్రహ్మాండమయినదగుటచే దానిని చంపుటకు మరఫిరంగు లుపయోగింపవలసి వచ్చినట. చంపిన పిమ్మట దానిని గొప్ప క్రేనుపుల్లీలతో గూడ పైకెత్తుటకు వీలు గాలేదట.

సముద్ర సర్పముల యొక్క భయంకర కృత్యము లిటీవల కొన్ని ఆస్ట్రేలియానుండి తెలియవచ్చుచున్నవి. సముద్ర తీరమునందలి కొన్ని ప్రదేశములనుండి [illegible] పశువులు నిశ్శబ్దముగా దొంగిలింపబడుచు వింతగా హరింపబడెడివి. [illegible] సాధారణముగా నొంటిగ గల పశువులయందే [illegible] ఒక రాత్రి మాత్రము రహస్యము కనుగొనబడినది. [illegible] ఒక బాలుడు తెచ్చి మరికొందరి సహాయముతో పరీక్షింపగా పామువలె నున్న ఒక గొప్ప జంతువు నోట నొక పశువును గరచుకొని తల పైకెత్తి చరచర భయంకరముగ వేగమున పరుగెత్తుచు సముద్రము లోనికి బోవుట గానవచ్చెను. (తెలుగు)

౫వ యాదవ మహాజన సభ నేపల్లె

౧౯౩౪ సం॥ ది ౧౯. ౨౦ వ [illegible] తారీఖులలో నేపల్లెలో మహాసభ జరుపుటకు నిశ్చయించినారు గాన తామందరు విచ్చేసి సభను జయప్రదముగా [illegible] ప్రార్థితులు.

ఇట్లు

యాదవసంఘ కార్యదర్శి,

జి. పిచ్చయ్యగారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు,

ఆం. లక్ష్మయ్యగారు.

మైసూరు విశ్వవిద్యాలయ పట్టప్రదానసభ

జగదీశ చంద్రబోసుగారి ఉపన్యాసము

భారత ప్రాచీన ప్రతిభ మరల విదితము కాజాలదని యువ్వ ప్రారంభమున నేను విని నిశ్చేతనుడనైతిని కాని కార్య పరతంత్రుడనై పలుసారులు విఫల యత్నుడనుగూడ నగుటవలననే కాల క్రమమున నాకొదిగులువదలి మంచి ధైర్యము కలిగినది. మన ప్రాచీనులు ప్రయత్నించి కనిపెట్టి భద్రపరచిన విజ్ఞానమును పునరుజ్జీవితము గావించినగాని జాతీయత సరిగా వికసింపజాలదని నేను గ్రహింపగలిగితిని. దానిశక్తి అపారము. జాతీయ భావవికసనమువలన నదిలోపల నుండియే కలుగవలెను. మనము ప్రాచీన గౌరవమున కర్హతగల వారసులముగా నుండవలెను గాని పట్టి జాలికలము కాగూడదు.

ప్రపంచాభివృద్ధి యేదో యొక జాతి వలననే కలిగినదని తలచుట వట్టి మౌఢ్యము. ప్రపంచ మంతయును పరస్పరా ధారాధేయ సంబంధమును కలిగియున్నది. కాననే యైకమత్యమును నాగరకతా స్థైర్యమునుగూడ చేకూరినవి. శాస్త్ర పరిశోధనలందును పరిపాలనా విషయములందును అభివృద్ధిని కలిగించినవారు పాశ్చాత్యులు మాత్రమేయని అజ్ఞానులు నమ్ముచుందురు. మైసూరు సంస్థానోద్యోగులుగా నున్న డా॥ బ్రజేంద్ర నాథసీలు మైసూరు విశ్వ విద్యాలయము వైసు చాన్సలరుగారు వ్రాసిన ప్రాచీన హిందువుల పాజిటివు సైన్సు అను గ్రంథమును డా॥ ఆర్. శ్యామ శాస్త్రిగారు వ్రాసిన కౌటిల్యుల అర్థ శాస్త్రమును చదివినచో యీ సంశయము నివారణ కాగలదు. మన ప్రాచీనులు ఉదార భావులుగా నుండుట వలననే యితర జాతులవారు పలువురు మన దేశమునకు వచ్చి దీనిని మాతృ దేశముగా భావించుటగూడ తటస్థించినది.

బహిరంగముగా గోచరించెడు నపరిమిత భిన్నత్వమున సుస్థిరమగు నేకత్వము నిహితమై యున్నది. దీనివలన ప్రాచీనాభిప్రాయము లన్నియును నిరాధారములగుటచే [illegible]లో నా పరిశోధనల ఫలితమును గూర్చి యధికముగ సందేహము కలిగినది. రాయలు సొసైటీవారు పరీక్షించుటకొక సంఘమును నియమించిరి. విఖ్యాతులగు కేక ప్రభువు సర్ విలియం బ్రాగు విలియం బెయులిను (అంతు శాస్త్రవేత్త ప్రొఫెసరు ఆలివరు ల్లాసము) వృక్ష శాస్త్రవేత్తలు ప్రొఫెసరు జోనసు (కమిస్టు) గార్లు మున్నగువారు పరీక్ష గావించిరి. నా పరిశోధనలలో నెట్టి లోపమును లేదని నిర్ధారణ చేసిరి. ఆ సున్నితములగు నీ యుపకరణముల నన్నిటిని నావలన నేర్చుకొని నా కార్యాలయమున పనిచేయుచున్న భారతీయులే తయారు చేసిరి. భారతీయులకు పరిశోధనా కౌశల మేమియును లేదు గాన భారత దేశమున పరిశ్రామికాభివృద్ధి కవకాశము లేదని కొందరనుచుందురు. ఇది కేవలము నిరాధారమని నేను సందర్భమున స్పష్టముగా తెలుపుచున్నాను.

మన ప్రాచీనులు ధీరులు వారు నిర్భయముగా అరణ్యములను ఛేదించి అచట ఆశ్రమముల నేర్పరచి వానిని నివాస యోగ్యములుగా గావించిరి. ఇప్పటి వారికి పిరికితనము మెండు. అన్న వస్త్రములకు చాలినంత ధనము నార్జించుటతోనే వారు తృప్తినొందు చున్నారు. దీనికి సోమరి తనమును నిరుత్సాహమును కారణములు. కార్యదీక్ష నశించినది. కష్టములలో నిలువగల దార్ఢ్యము క్షీణించినది.

మీరు స్త్రీలలోను పురుషులలో నేవి ఉత్తమ లక్షణములో వానినే బడయవలెనని నేను కోరెదను. మీరు మీ సర్వస్వమును దేశమున కర్పించి మీ జీవితములను సార్థక మొనరింప గోరెదను. ఇప్పుడు దేశమునకు మీ సేవ ఆవశ్యకమై యున్నది. మన ప్రాచీన నాగరకత కోట్లకొలది వత్సరములనుండి యున్నను చెక్కు చెదరలేదు. మీరు దాని వినాశనమునకు కారకులు కాగూడదు మానవ ప్రపంచమునకు సేవ చేయుటయే మీ ముఖ్య కర్తవ్యము.

రాజప్రతినిధి, నాయకులతో సంప్రతించుట

సంస్కరణల విచారణ రాయలు కమిషను ఇండియాకు 1928 ఫిబ్రవరిలో వచ్చి దేశ పరిస్థితులను గమనించి తిరిగి మార్చిలో లండను పోవుననియు మరల సంఘ సభ్యులందరు గలసి అక్టోబరులో వచ్చి 1928-29 శీతకాల మంతయు ఇటనుండి విచారణ జేయుదురనియు యిచ్చటి రాజకీయ సంస్థలయందు సంభాషణలవలన తెలియుచున్నది.

ఢిల్లీలో సంభాషణ లెంత రహస్యముగ జరిగినను పై ప్రశ్నకు సమాధానము రాకపోలేదు. భారతీయులను అసెసర్లుగనో వేరు వేరు రాష్ట్రములందు సహాయ సభ్యులుగనో చేర్చుకొని కేవలము పార్లమెంటు సభ్యులే గల విచారణ సంఘమును నియమించుటకు వైస్రాయిగారి ప్రభుత్వమువారు అంగీకరించి యుండిరి. అసెసర్ల విధానముగూర్చి పత్రికలలో వెలువడినకలలో వాదము వైస్రాయిగారిని తబ్బిబ్బు జేసెను. అందుచే ఆగస్టులోనే రాయలు కమిషనుగూర్చి ప్రకటింపదలచినవారు యిప్పటివరకు వాయిదా వేసికొనిరి. ఈ లోపుగా ప్రజానాయకులతో సంప్రదించి వారినడుగ లేదను నింద తొలగించుకొన దలచిరి. అంతే కాక సంఘమును నియమించిన పిదప ఎవరు బహిష్కరించువారో యెవరు సహాయము జేయువారో గూడ ముందుగ తెలుసుకొనుటకు వీలుండును.

అధికారులు ప్రస్తుతము జేయుచున్న ప్రచారమునందు ప్రతికూలముగ నుండు రాజకీయకక్ష ఎసెంబ్లీలో నున్న ప్రతికూలవర్గమే. ఇతర కాంగ్రెసు మితవాదులనుగాని, ఇతర పక్షముల వారినిగాని ఏమయినను చెప్పి ఒప్పించవచ్చును. కాని కాంగ్రెసు ప్రతినిధులను యే రీతిగా ఒప్పించుట యను విషయమును ప్రభుత్వమువారు ఆలోచింపనే లేదు. ఇంక ప్రభుత్వమువారు చేరదీయగలవారు ఎసెంబ్లీలో నున్న సక్రమాందోళన పరులు రిస్పాన్సివు వాదులు, మితవాదులు, స్వతంత్రులు మున్నగువారు దీనికి ప్రత్యామ్నా సాంఘిక పక్షపాతులను భూస్వాములను మున్నగువారిని చేరదీయుట ఇర్విను ప్రభువున కిష్టములేదు.

సులోచనములు.



మన దేహమునకు ముఖకట్టు అలంకార వస్తువేది? ఈ సంగతి సూక్ష్మమైన సులోచనములేనా: అట్టివి ముఖ్యవస్తువు రోగ నివారణకై, దోష నివారణకై నాంచుట తమకు తెలుసుకలదా విశదమే కదా.

అవి మీ నేత్రములకెంత హాని భూతమో ఆలోచించితిరా? అట్టి కళ్లజోళ్ల మూలకట్టి రోగముండి నను పాశ్చాత్యదేశ సంబంధమునందుండి ఆశీర్వాదగ సలహా పొందుట, శాస్త్రీయముగ సరిచూచుకొని రోగమును సివుర్తించి మంచి దొర్కు! ఈ రోగములు మా వద్ద ఉచిత పరీక్షితో కూడిన శాస్త్రోక్త ప్రకారము సులోచనములు మాదగ్గర బహుతక్కువ ధరలకు దొరుకును.

రాయల్ సులోచనములు కంపెనీ,

జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు.

అపూర్వ గ్రంథము! **జీవబ్రహ్మైక్య** వెలువడినది!

రాజయోగ సారామృతము

ఇది, కడపజిల్లా గండికోట అగ్రహారవాసులును, జీవబ్రహ్మైక్య వేదాంత రహస్యమును రచియించిన శ్రీ పరమానంద సచ్చిదానంద యోగీశ్వరులవారిచే రచియింపబడినది

ఇందు, మనోవేగమును నిలిపి పూర్వజన్మమును తెలిసికొను పద్ధతియు, తన వర్తమాన భూతభవిష్యత్కాలములను తెలిసికొను పద్ధతియు, మరణానంతర మున తనకు కలుగబోవు జన్మము ను తెలిసికొను పద్ధతియు, ప్రాణాయామాభ్యాసముచేత వ ఆయుర్దాయమును వృద్ధిచేసికొను పద్ధతియు, ఇంకను అనేక శాస్త్రములును తెలుపబడియున్నవి. వాటి నెల్ల విపులముగా వివరించు అపూర్వము గ్రంథమును చదివి గ్రహించుకొనవలయును సుమా!

శ్రీ పరమానందసచ్చిదానంద యోగీశ్వరులు, గండికోట కడపజిల్లా.

జీవబ్రహ్మైక్య రాజయోగ సారామృతము ... రు అ

1010 పుటలు, 15 పటములును గలది ... 4—1

The Secret of the Vedanta, Soul 1st Part. In English 2-8. [& God

వి. పి. ఖర్చులు ప్రత్యేకము,

శ్రీ సచ్చిదానందర్ కంపెనీ,

1461, ...బాజార్, చెన్నపురి.

విత్తనములు   ములకలు



టమాట

పలువిధములైన ... , పెద్ద మిరపకాయ, గోబిపువ్వు, ... , ... , నోలుకోల్, ... , టమాటాల యొక్క ఇతర కూరగాయ పుష్పవిత్తనములు. మంచిరకము తెలుపబడినవి. తోటలు వేయు విధములు తెలుపుదుము. స్వామలముల గూర్చి సలహాలిచ్చెదము. వెలలు తెలుపు పట్టిక ఉచితము.

ఎం. ఆర్. సిద్దగాని ... ఎఫ్. ఆర్. ఎచ్. ఎస్. (లండన్) తో ... ఉత్తరము.

పాయిన్ హార్టికల్చరల్ ఇన్‌స్టిట్యూట్,

బంగాళా ఆఫీసు వద్ద,

౧౬౦. జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు.

కేంద్ర సంఘమున ప్రచురిత పుస్తకములు.

నిజాం రాష్ట్రాంధ్రులు	వెల రు.	౧ కి ౦-౨	ప్రతులు.
నిజాం రాష్ట్రాంధ్రుల అభివృద్ధి మార్గములు	,,	౦-౮	,,
నిజాం రాష్ట్రముయొక్క జన పరిగణన (సెన్సస్)	,,	౧-౨	,,
గోలకొండ జిల్లాలో ఆంధ్రకవులు ౧ భాగము	,,	౧-౬	,,
గోలకొండ జిల్లాలో ఆంధ్రకవులు ౨ భాగము	,,	౧-౬	,,
విద్యావిషయిక సభలను గూర్చి హైకోర్టు తీర్పు (ఉర్దూ)	,,	౧-౬	,,

ఈ గ్రంథములు నిజాం రాష్ట్రములోని ప్రతి ఆంధ్రుడును చదివి ... చెందవలయును.

... కాశీనాథరావు

కార్యదర్శి, ఆంధ్రమహాసభ, ... హైదరాబాదు.

రయ్యత్

(ఉర్దూ వార పత్రిక)

ఆదివారము ... తేది మొదలుకొని ప్రతి గురువారము హైదరాబాదునుండి వెలువడును. ఇందు దేశవార్తల ... , ... , విషయము లను ముఖ్యముగా రాజకీయ విషయములను, సమయానుకూలమైన యోగ్యములగు చిత్రములను, ... డబల్ క్రౌన్ సైజుగల ౧-౨ పేజీలతో నుండును. సం॥ చందా రు ౪—౦—౦ లు.

మేనేజర్ రైయతు కార్యాలయము

ఉస్మాను బజారు

హైదరాబాదు దక్కన్

ఉపయోగించుడు

"ఇలియాస్ కంపెనీ"

యొక్క హిందూదేశమునందు మిక్కిలి ప్రకాశింపబడిన, మేలైన, మంచి సువాసనగల, అన్నిరకముల తేయాకు, తేయాకుపొడి ప్రతి దుకాణమునందు దొరకును.

ఏజంట్ — గోవర్ధనదాసు మార్జీ

... శాంతరాం స్ట్రీటు సికింద్రాబాదు (దక్కన్)

... ప్రసిద్ధి జెందినది   రిజిష్టరు చేయబడినది.

నా. గౌరీశంకరవర్మ అండు కో

మాదగ్గర సంస్కృతాంధ్ర గ్రంథములును వేదాంత, జ్యోతిష, వైద్య, నాటక, పద్యకావ్యములును, ఇంగ్లీషు, ఉర్దూ, ... పుస్తకములును, సమస్త గ్రంథములను కొనుటకును, పుస్తకములను వి. పి. గా, పంపగోరువారు సగము శైకము ముందుగా మనియార్డరు ద్వారా పంపవలయును. పుస్తకములను వ్రాయువారు జవాబుకార్డు వ్రాయవలయును. జవాబు కోర్డు వ్రాయనివారలకు జవాబు వ్రాయబడదు.

ఆంధ్ర బుక్కు డిపో,

౨౮౩, రెసిడెన్సి పెద్దగడియారపు స్తంభము దగ్గర

హైదరాబాదు దక్కన్.

REG. No N. 45.

REG. No. M. 2185

గోలకొండ పత్రిక.
ట్రూప్ బజారు హైదరాబాదు, దక్కన్.
సంవత్సరము చందా రు. ౬-౦-౦
అర్ధసంవత్సరము „ , ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౮

STAMP.

Printed and Published by S. Prathapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.